


# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

సోమవారం,
ఆగస్టు 18, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## ఓట్ల చోరీ బట్టబయలై... ఈసీ బెంబేలు

### అందుకే అఫిడవిట్ డిమాండ్లు

### బీజేపీని అడగలేదేం: రాహుల్

### బిహార్‌లో ఓట్ల చోరీ వాస్తవం

### 'ఓటర్ అధికార్ యాత్ర'లో ఉద్ఘాటన



సాసారాం: కేంద్రం ఎన్నికల సంఘం బాగోతం దేశ ప్రజలందరికీ తెలిసిపోయిందని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. అధికార బీజేపీతో చేతులు కలిపి ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల వేళ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరిట గోల్‌మాల్‌కు తెరతీశారన్నారు. అనుకూలురైన వ్యక్తులను ఓటర్ల జాబితాలో చేర్చి, వ్యతిరేకుల పేర్లు తొలగించి ఎన్నికల్లో నెగ్గేలా పెద్ద కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. "ఈసీ%-%బీజేపీ కుట్రలను ఎట్టి పరిస్థితుల్లోనూ సాగనివ్వబోం. ఎన్నికల చోరీని బిహార్ ప్రజలు సహించబోరు. పేదల ఓటు హక్కును కాపాడి తీరతాం" అన్నారు. బిహార్‌లోని సాసారాంలో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'ఓటర్ అధికార్ యాత్ర'ను రాహుల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఓట్ల చోరీని బయటపెట్టాక ఈసీకి దిక్కుతోచడం లేదని ఎద్దేవా చేశారు. అందుకే అఫిడవిట్ దాఖలు చేయాలనే డిమాండ్లను తెరపైకి తెస్తోందని అన్నారు. "ఈసీ వెబ్‌సైట్ నుంచి తీసుకున్న డేటాతోనే ఓట్ల చోరీని బయటపెట్టా. అలాంటప్పుడు మళ్లీ అఫిడవిట్ ఎందుకు? ఓట్ల చోరీపై బీజేపీ నేతలు కూడా ప్రెస్‌మీట్ పెట్టి ఆరోపణలు చేశారు. అఫిడవిట్ దాఖలు చేయాలని వారినెందుకు అడగలేదు? ఎన్నికల వీడియో ఫుటేజీ కోరితే ఈసీ స్పందించకపోవడం వెనక మతలబేమిటి?" అని నిలదీశారు.

**ఓట్ల చోరీతోనే విజయం**

"ఇటీవల లోక్‌సభతో పాటు పలు అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీతోనే బీజేపీ గెలిచింది. మహారాష్ట్రలో కోటి మంది కొత్త ఓటర్లను చేర్చి అధికారంలోకి వచ్చింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆదే కుతంత్రం మొదలైంది. అడ్డదారిలో నెగ్గజూస్తున్నారు. వారి కుట్రలు సాగనివ్వం. బిహార్, అస్సాం, పశ్చిమ బెంగాల్ సహా ఎక్కడ ఓట్ల చోరీకి

(మిగతా 2వ పేజీలో)

## టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌పై

# చంద్రబాబు ఫైర్!

- జూనియర్ ఎన్టీఆర్ సినిమాపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వివాదాస్పద వ్యాఖ్యలు
- తెలుగు యువత నేతతో మాట్లాడిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్
- ఎమ్మెల్యే తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం
- గ్రూపు రాజకీయాలు, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే సహించేది లేదని స్పష్టీకరణ
- మరో ఇద్దరు ఎమ్మెల్యేల పనితీరుపై కూడా సీఎం అసంతృప్తి



తెలుగుదేశం పార్టీలో గ్రూపు రాజకీయాలు, అంతర్గత విభేదాలపై ముఖ్యమంత్రి, పార్టీ అధినేత చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, వర్గ పోరును ప్రోత్సహించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పనితీరుపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి నష్టం కలిగించే చర్యలు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే, 'వార్ 2' సినిమా విడుదల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తెలుగు యువత నాయకుడు గుత్తా ధనుంజయ నాయుడుతో ఫోన్‌లో మాట్లాడిన ఆడియో సంభాషణ ఒకటి బయటకు వచ్చింది. లోకేశ్ గురించి మాట్లాడితే ఎవరినీ వదిలిపెట్టేది లేదని, అనంతపురంలో సినిమా ప్రదర్శనకు వీల్లేదంటూ ఎమ్మెల్యే తీవ్రమైన భాషలో హెచ్చరించినట్లు (మిగతా 2వ పేజీలో)



## ఎన్‌డిఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థి

# రాధాకృష్ణన్

న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి పదవి ఎన్నికకు ఎన్‌డిఎ అభ్యర్థిగా మహారాష్ట్ర గ వర్నర్ సిపి.రాధాకృష్ణన్ ను ఎంపిక చేశారు. ఈ విషయాన్ని బిజెపి వర్గా లు ఆదివారం రాత్రి ప్ర కటించాయి. ఎన్‌డిఎ అభ్యర్థి ఎవరవుతారనే అంశంపై నెలరోజులు గా తీవ్ర ఉత్కంఠ నెలకొ ని ఉంది. ఆదివారం బి జెపి పార్లమెంటరీ పా ర్టీ సమావేశంలో సిపి రాధాకృష్ణన్ ఈ పదవికి అభ్యర్థిగా ఎంపిక చే సినట్లు, ఆయన ఎన్‌డిఎ తర ఫు అభ్యర్థి అవుతారని సమావేశం తరువాత బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ప్రకటించారు. ఇప్పటికే ఎన్‌డిఎలో మిత్రపక్షాల నుంచి ఉప రాష్ట్రపతి పదవికి అభ్య ర్థి ఎంపిక నిర్ణయాధికారం బిజెపికి వదిలిపెట్టిన దశలో, ఇప్పుడు బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఇప్పుడు మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన వారు. రెండుసార్లు ఎంపి అయ్యా రు. ఇక సిపి రాధాకృష్ణన్ పేరు ఖరారు కావడంతో మంగళవారం ఎన్‌డిఎ పార్లమెంట రీ పార్టీ సమావేశానికి పిలుపు నిచ్చారు. ఆ రోజున సిపి కూడా హాజరవుతారు. ఎన్‌డిఎ మిత్రపక్షాల నాయకులు కూడా వస్తారని వెల్లడైంది. సిపినే ఈ పదవికి ఎంపిక అవుతారని ముంబైలో ఉదయమే సంకేతాలు వెలువడ్డాయి. గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ముంబైలోని ప్రఖ్యాత సిద్ధి వినాయక దేవాలయానికి వె ళ్లి పూజాదికాలు నిర్వహించారు. ఉద్ధవ్ థాకరే శివసేన వర్గం ఎంపి సంజయ్ రౌత్ తరఫున కూడా అభినందనలు వెలువడ్డాయి. రాధాకృష్ణన్ తమిళనాడులోని

(మిగతా 2వ పేజీలో)

# 21న ఓయూకు సీఎం రేవంత్

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించనున్న సీఎం



హైదరాబాద్ : ఓయూ క్యాంపస్‌లో నిర్మించిన కొత్త హాస్టల్ భవనాలు, ఇతర అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 21న ఉస్మానియా యూనివర్సిటీకి రానున్నారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.కాశీం ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలసి 21వ తేదీన ప్రారంబోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓయూలో రూ.80 కోట్ల వ్యయంతో నిర్మించిన రెండు హాస్టళ్ల భవనాలను ప్రారంభించడంతో పాటు గిరిజన సంక్షేమ శాఖ నిధులతో నిర్మించనున్న మరో రెండు కొత్త హాస్టల్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో

(మిగతా 2వ పేజీలో)



## ఢిల్లీలో స్పేస్ హీరో

# శుభాంశు శుక్లాకు

## ఘన స్వాగతం



## కాళేశ్వరంపై

# కుట్రలు

**::: మాజీ మంత్రి హరీశ్‌రావు**

సిద్దిపేట : కాళేశ్వరం మో టార్లు ఆన్ చేస్తారా.. లేకుంటే లక్షలాది రైతులతో కలి సి వెళ్లి మమ్మల్ని ఆన్ చేసుకోమంటారా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కాంగ్రె స్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. సీఎం రేవం త్ రెడ్డి నేరపూరిత నిర్ణయాలతో నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుందన్నారు. బిఆర్ఎస్‌పై బురద చల్లడానికే కాళేశ్వరం మోటార్లను ఆన్ చేయడం లేదని మండిపడ్డారు. రాజకీయాలు మాని రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాల ని సూచించారు. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి ప్రాజెక్టులను నింపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాల కంటే రాజకీయాలే ము ఖ్యంగా మారాయన్నారు. కట్టిన ఇల్లు పెట్టిన పొయ్యిలాగా కాళేశ్వరం ప్రాజెక్టు ఉంటే ఈ ప్రభుత్వం నీళ్లను

(మిగతా 2వ పేజీలో)



## గ్రామీణ రోడ్ల పునర్‌నిర్మాణానికి రూ.143 కోట్లు

**::: వర్షాల పరిస్థితిపై మంత్రి సమీక్ష**

## లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రేపట్నుంచి శిక్షణ


**::: పొంగులేటి**



## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

**::: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**






# మునుగోడులో 3 ముక్కలాట




## ఉప ఎన్నిక తర్వాత జరిగిన అభివృద్ధి నాదంటే నాది!

- చలమల్ల కృష్ణారెడ్డి సీఎం రేవంత్ రెడ్డి వదిలిన బాణమా.!
- మునుగోడు కాంగ్రెస్ నేతలతో రహస్య మంతనాల మతలబు ఏంటి?
- రాజగోపాల్ రెడ్డికి మునుగోడు అభివృద్ధి కావాలా.!
- మంత్రి పదవి కావాలా.? కాంట్రాక్ట్ పనులు కావాలా? కూసుకుంట్ల ఫైర్

**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో మునుగోడు నియోజకవర్గం గ్రూప్ తగాదాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుతుంది, గత నెల రోజులుగా మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని ప్రకటనలు చేయడం సహజంగా జరిగింది, ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు కాకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవలేమని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఒక సందర్భంలో మాట్లాడారు, బిజెపిలో నన్ను కాంగ్రెస్ లో చేరాలని అధికారం వస్తే మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చారని నన్ను కొందరు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని ఒక ప్రకటన లో తెలిపారు, భువనగిరి పార్లమెంటు గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తారని మరొకసారి హామీ ఇచ్చారని తెలిపారు, రెండేళ్లు గడిచిన మంత్రి పదవి ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు, ఒక ప్రకటనలో మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ గవర్నమెంట్ ఉంటుందని నేనే సీఎం అని రేవంత్ రెడ్డి చెప్పిన ప్రకటనతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యతిరేకించారు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటనలతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోయారు, ఇదే సందర్భంలో మునుగోడు నియోజకవర్గంలో చలమల్ల కృష్ణారెడ్డి పర్యటనలు, కొన్ని ప్రకటనలతో తెలుస్తుంది ఏమిటంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బంధువు చలమల్ల కృష్ణారెడ్డిని మునుగోడు నియోజకవర్గంలో రంగంలోకి దింపారు అనేది తెలుస్తుంది, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చెక్ పెట్టడానికి తన బంధువు చలమల్ల కృష్ణారెడ్డిని మునుగోడు నియోజకవర్గం లో రంగంలోకి దింపినట్లు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు,

మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రాజీనామా చేసి,ఉప ఎన్నికల్లో బిజెపి నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉప ఎన్నికల్లో గెలిచిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, నేను రాజీనామా చేస్తేనే నియోజకవర్గ అభివృద్ధి అయిందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వాదన, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వ్యతిరేకిస్తున్నారు, ప్రెస్ మీట్ లో రాజగోపాల్ రెడ్డికి మునుగోడు మీద ప్రేమ లేదు నియోజకవర్గానికి నిధులు అవసరం లేదు వస్తే మంత్రి పదవి కావాలి! లేదా ప్రభుత్వం వేలకోట్ల కాంట్రాక్ట్ లు ఇవ్వాలని ఉద్దేశం తప్ప మునుగోడు నియోజకవర్గం ప్రజల మీద ప్రేమ లేదని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి పై ఆరోపణలు చేశారు

### మునుగోడు నియోజకవర్గంలో మూడు ముక్కలాట మొదలైంది.?

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని,రాజకీయ సమాధి చేయాలని కుట్రలతో సీఎం రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని మునుగోడు వర్గానికి నిధులు సమకూర్చకుండా, ఇటు మంత్రి పదవి ఇవ్వకుండా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని గందరగోళంలో పెడుతున్నట్లు మునుగోడు నియోజకవర్గం రాజకీయ విశ్లేషణలకు చెప్తున్నారు, చలమల్ల కృష్ణారెడ్డి మాత్రం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉప ఎన్నికల్లో బిజెపిలోకి పోతే మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నానని బల్ల గుద్ది చెప్తున్నారు మునుగోడు లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేది నేనే ఎప్పటికైనా మునుగోడు నియోజకవర్గం నాదే అని తన కాంగ్రెస్ శ్రేణులతో రహస్య మంతనాలు చేస్తున్నట్లు తెలుస్తుంది, చాలమల్ల కృష్ణారెడ్డి మునుగోడు నియోజకవర్గంలో మృతి చెందిన కుటుంబాలకు, ఆపదలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు ఆర్థిక సహాయం అందిస్తూ, శుభకార్యాల్లో పాల్గొంటూ తన క్యాడర్ ని బలోపేతం చేసుకుంటున్నట్లు తెలుస్తుంది.

### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజకీయ ప్రస్థానం అయోమయం.!

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఎంత గొప్పగా ఉన్నా, తెలంగాణ ఉద్యమంలో పార్లమెంట్ సభ్యుడిగా పోరాటాలు చేసిన, మునుగోడు నియోజకవర్గానికి నిధులు అందడం లేదని గత ప్రభుత్వం మీద పోరాటం చేసి ఎమ్మెల్యేగా రాజీనామా చేసి, ఉపఎన్నికకు పోయిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బిజెపి నుంచి పోటీ చేయడం ఓడిపోవడం, తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ లో చేరి కాంగ్రెస్ నుంచి పోటీ చేయడం ఎమ్మెల్యేగా గెలిచిన రెండు సంవత్సరాలుగా నియోజకవర్గం అభివృద్ధి చేయలేకపోవడం తన సొంత నిధులతో టూ వీలర్ వాహనదారులకు హెల్మెట్ లను అందజేయడం, నియోజకవర్గంలో కంటి పరీక్షలు చేయించడం, చిన్న చిత్తుక అధిక సహాయాలు అందిస్తూ తన సొంత నిధులతో కార్యక్రమాలు చేయడం తప్ప, ప్రభుత్వం నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం.,! కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభివృద్ధిలో వెనకంజలో ఉన్నారని నియోజకవర్గ ప్రజలకు తెలుస్తుంది వేచి చూడాలి మునుగోడు అభివృద్ధి చేసేది ఎవరు

---

## తాజ్ పూర్ గ్రామంలో పోచమ్మ మహంకాళి బీరప్ప బోనాల పండుగ విచ్చేస్తున్న బంధుమిత్రులకు స్వాగతం సుస్వాగతం : డాక్టర్ ర్యాకల శ్రీనివాస్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో అత్యంత వైభవంగా జరిగే పోచమ్మ, మహంకాళి, బీరప్ప బోనాల మహోత్సవాలకు విచ్చేస్తున్న బంధుమిత్రులకు మరియు పరిసర ప్రాంత ప్రజలకు స్వాగతం సుస్వాగతం తెలిపారు సామాజికవేత్త బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

---

## పొంగుతున్న కృష్ణా, గోదావరి

నాగార్జునసాగర్ : ఎగువన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌తోపాటు తెలంగాణ, ఏపీలోనూ భారీ వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా, గోదావరి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదుల ఉధృతి ఆదివారం మరింత పెరిగింది. కాళేశ్వరం వద్ద పుష్కర ఘాట్లను తాకుతూ 9.980 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది. అన్నారం (సరస్వతి) బరాజ్ వద్ద ఇన్‌ఫ్లో 80 వేల క్యూసెక్కులకు చేరింది. బరాజ్‌లోని మొత్తం 66 గేట్లు ఎత్తి వరద మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. మేడిగడ్డ బరాజ్‌కి 5.66 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. మొత్తం 85 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. మంథని మండలం సిరిపురం సమీపంలోని పార్వతీ బరాజ్‌కి 1,84,330 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, అదేస్థాయిలో ఔట్ ఫ్లో కొనసాగుతోంది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద 12.98 మీటర్లకు గోదావరి నీటి మట్టం చేరుకుంది. సోమవారం నాటికి మరింత పెరిగే అవకాశమున్నట్లు అధికారులు తెలిపారు. కొండాయి వద్ద జంపన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో అధికారులు పడవల ద్వారా మల్యాల, కొండాయి, ఐలాపురం, గోవిందరాజు కాలనీ ప్రజలను తరలిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, తహసీల్దార్ జగదీశ్, ఎంపీడీఓ శ్రీనివాస్, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ క్రాంతికుమార్ తెలిపారు.



# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

## ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ ఆగస్టు 17 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలంలోని పలు మృతుల కుటుంబాలని ఆర్థిక సహాయం అందజేసిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, రాంరెడ్డి పల్లి గ్రామంలో క్యాత్రమోని పాపయ్య,గోవిందు రాములమ్మ, అనారోగ్యం తో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బిజెపి సీనియర్ నాయకులు ఊర్కొండ మండల మాజీ మండల అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు ద్వారా తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారికి తక్షణ ఆర్థిక సహాయం రూ”5000 వేల రూపాయలు చొప్పున ఇరువురికి కలిపి 10 వేలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామలు సుజీవన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఊర్కొండ బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఓర్సు ఆంజనేయులు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సంగోజు బ్రహ్మచారి బీజేవైఎం మాజీ మండలాధ్యక్షుడు జమ్ముల గణేష్,బిజెపి సీనియర్ నాయకులు సంగోజు వెంకటేష్,రాంరెడ్డిపల్లి బూత్ అధ్యక్షులు జమ్ముల జంగయ్య గుండ్లపల్లి లక్ష్మణ్ మండల సీనియర్ నాయకులు హరిప్రసాద్ రాము మరియు గ్రామ యువకులు



శ్రీనివాస్ యాదవ్ అనిల్ కుమార్ కురువ రమేష్ యాదవ్ కుమ్మరి మల్లయ్య, ఆంజనేయులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





# తాజ్ పూర్ గ్రామంలో వైభవంగా పోచమ్మ, మహంకాళి, బీరప్ప బోనాల మహోత్సవం

### కనులు పరవశించేలా వీధి వీధి ఆధ్యాత్మిక శోభతో బోనమెత్తిన తాజ్ పూర్ మహిళలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా గ్రామంలో పోచమ్మ, మహంకాళి, బీరప్ప బోనాల మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆధ్యాత్మిక శోభతో డప్పుల దరువులతో శివసత్తుల పూలకాలతో పోతరాజుల విన్యాసాలతో యువత ఆటపాటలతో మహిళలు బోనాలను ఊరేగింపుగా పురవీధుల గుండా వెళ్లి గ్రామ దేవతలు పోచమ్మ తల్లి, మహంకాళి, బీరప్ప ఆలయాల్లో తమ మొక్కులను చెల్లించి తమ కోరికలు నెరవేరాలని అమ్మవారిని వేడుకున్నారు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ మా గ్రామంలో జరిగిన బోనాల మహోత్సవానికి ఆహ్వానించిన ప్రతి ఒక్కరు రావడం సంతోషంగా ఉందని అన్నారు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆధ్యాత్మిక శోభతో బోనాల మహోత్సవంలో పాల్గొన్న గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు

# మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు రూ.20లక్షలతో బిసి కాలనీకి దారి

మిర్యాలగూడ ఆగస్టు 17:- మిర్యాలగూడ మండలంలోని జైత్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీకి మాజీ ప్రజా ప్రతినిధుల సహకారంతో కాలనీ ఎట్టకేలకు దారి లభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మిర్యాలగూడ మండలంలోని ఉమ్మడి దొండవారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీకి సుమారు రూ.20 లక్షలతో భూమి కొనుగోలు చేసి ఏర్పాటుచేసిన రహదారిని ఆదివారం మాజీ సర్పంచి పాశం నరసింహారెడ్డి, ఎంపీటీసీ పాశం హైమావతి ప్రారంభించారు. గత రెండు సంవత్సరాలుగా దారి లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో దారి ఉన్న స్థానిక రాజకీయ కక్షల కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. కాలనీలో సుమారు 30 కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నారు. దారి లేకపోవడంతో సాగర్ ఎడమ కాలవ పైనే వాహనాలు నిలిపి పొలాల మధ్య నుండి విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు నడవవలసిన పరిస్థితి నెలకొంది. ఎన్నో పర్యాయాలు జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ కు విన్నవించిన, హైకోర్టు నుండి ఆదేశాలు వచ్చిన గతంలో ఉన్న రహదారిపై రాకపోకలను పునరుద్ధరించ లేకపోయారు. చివరకు కాలనీ సమీపంలోని రైతు దారికి భూమి ఇవ్వడానికి ఒప్పుకోవడంతో దారికి సంబంధించిన భూమిని రూ. 17 లక్షలకు కొని రహదారి ఏర్పరచుకున్నారు. రహదారి ఏర్పాటుపై స్థానిక మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించారు. దీంతో గ్రామానికి రహదారి సమస్య తీరింది. దారి ప్రారంభోత్సవం సందర్భంగా వారికి పూల జల్లు కురిపించి స్వాగతం పలికి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి



చేయాలన్నారు. అధికారం ఉన్నా లేకున్నా పుట్టిన ఊరికి సహాయం చేయడానికి ముందుంటానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఈశ్వర్, మాజీ సర్పంచులు సుజాత రమణ, బిక్షంగౌడ్, గంగాధర్, దొండ నాగయ్య, పాశం రవీందర్రెడ్డి, గార్లపాటి సుధాకర్రెడ్డి, సాగర్రెడ్డి, కటికర్ల కృష్ణయ్య, కటికర్ల శ్రీను, నక్క వెంకన్న పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడిగా శాగ చంద్రశేఖర్ రెడ్డి



### హర్షం వ్యక్తం చేసిన పంతంగి గ్రామ బిజెపి నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 17 : భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన శాగ చంద్రశేఖర్ రెడ్డి ఎన్నిక కావడంతో ఆ గ్రామానికి చెందిన బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు శాగా చంద్రశేఖర్ రెడ్డి నీ ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు బిజెపి శ్రేణులు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన యువకుడు బాజాపా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం అవడం తమ గ్రామానికి గర్వ కారణం అని అలాగే కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేస్తామని..తమ గ్రామం నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతటి వేణు, మార్గం నగేష్, కడగంచి తిరుమలేష్, దయ్యాల సురేష్,పంతంగి రవి చారి,శాగ రాజేందర్,గార్దుల నరేష్,బాతరాజు రాజు,వెంకటేష్,సప్పిడి మల్లారెడ్డి, బొడిగె నవీన్, కొత్త నవీన్,గుండె పురం శివాజీ,బాతరాజు సాయి, బోడిగే శివ, తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ సంస్కృతిక విలువలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయి

### మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 17 : తెలంగాణ సాంస్కృతిక విలువలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో బోనాల మహోత్సవం సందర్భంగా పబ్బు రాజు గౌడ్, శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. దేశ విదేశాలలో సైతం బోనాల జాతర జరుపుకుంటున్నారంటే అందుకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సాంప్రదాయాలే దానికి నిదర్శనం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బోనాల జాతర తెలంగాణలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో మునుగోడు నియోజకవర్గం లో ప్రజలను చల్లగా చూడాలని ఆయన వేడుకున్నారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండే విధంగా అమ్మవారు చూడాలని అన్నారు. ఆ అమ్మవారి ఆశీర్వాదంతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి - లక్ష్మి దంపతులు కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మల్కాజిగిరి బాబు, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్,పబ్బు రాజు గౌడ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు..



## శేరిగూడెం గ్రామంలో వైభవంగా ముత్యాలమ్మ బోనాల మహోత్సవం

### కనులు పరవశించేలా వీధి వీధి ఆధ్యాత్మిక శోభతో బోనమెత్తిన మహిళలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండలం శేరిగూడెం గ్రామంలో ముత్యాలమ్మ శ్రావణమాసం బోనాలను వైభవంగా నిర్వహించారు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆధ్యాత్మిక శోభతో డప్పుల దరువులతో శివసత్తుల పూనకాలతో పోతరాజుల విన్యాసాలతో గ్రామ బొడ్రాయి వద్ద అంగరంగ వైభవంగా మహిళలు బోనాలు ప్రదర్శించి ముత్యాలమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి బోనాలను సమర్పించారు, ఈ బోనాల మహోత్సవంలో గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## హోటల్ నల భీమా అభిరుచులు ప్రారంభించడానికి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి ఆహ్వానం

కొత్తపేట్ వార్త మిర్రర్ ప్రతినిధి : కొత్తపేటలో 20-08-2025 బుధవారం హోటల్ నల భీమా అభిరుచులు హోటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి హోటల్ యజమానులు నీళ్ల లింగస్వామి గౌడ్, ఈమని విజయభాస్కర్ రెడ్డి, వద్దిపాటి వెంకటేష్, ప్రశాంత్ రెడ్డి, దగ్గు మాటి కృష్ణ చైతన్య, సలాం తెలంగాణ పత్రిక ఎడిటర్ గుట్టివర్తి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు, వీరు సందర్భంగా మాట్లాడుతూ కొత్తపేట ప్రాంతంలో రుచికరమైన వంటలను అందించడానికి, పేద మధ్యతరగతి ప్రజలకు ధరలు అందుబాటులో ఉండేలా ఆరోగ్యకరమైన వంటలతో అద్భుతమైన రుచులతో నలభీమా అభిరుచులు హోటల్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.



## బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై 25న ఇంద్ర పార్కులో ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష

మిర్యాలగూడ , ఆగస్టు 17:-( వార్త మిర్రర్) బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే కార్యక్రమంలో భాగంగా ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఇంద్ర పార్కులో సత్యాగ్రహ దీక్ష కు మద్దతుగా బీసీలు హైదరాబాద్ కి తరలిరావాలని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ కోరారు. స్థానిక బిసి యువజనులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లపై అన్ని రాజకీయ పార్టీలు నిత్యం బీసీ జపం చేస్తూ బీసీలపై కపట ప్రేమ చూపుతూ రాజకీయ పార్టీలు పబ్బం గడుపుతున్నారన్నారు. రాజకీయ పార్టీలకు బీసీలపై ప్రేమ ఉంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ బీసీలకు అవకాశం ఇస్తారో వేచి చూడాలన్నారు బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్న రాజకీయ పార్టీలకు బీసీలే ఒక రాజకీయ శక్తిగా ఎదిగే సమయం ఆసన్నమైందన్నారు. ఆర్.కృష్ణయ్య నిత్యం బీసీల కోసం 50 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు ధర్నాలు రాస్తారోకాలు చేసి 70 సంవత్సరాల వయసులో కూడా బీసీల కోసం దీక్షకు పూనుకున్నందుకు బీసీలంతా మద్దతుగా 25న ఊరుకో బండితో హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో జరిగే సత్యాగ్రహ దీక్షకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిలకల మురళి యాదవ్, గంగాధర్, రాయంచు నరసింహ, నరేష్, సతీష్, వెంకట్ పాల్గొన్నారు




## హాకర్ల సమస్యను పార్లమెంట్లో చర్చిస్తా:ఎంపీ దుర్ల మహతోజి

కాప్రా,వార్త మిర్రర్,ఆగస్టు17:సోషల్ మీడియా ప్రభావితంతో పత్రికల ఆదరణ తగ్గిందని ఎంపీ దుర్ల మహాతోజి అన్నారు.జార?ండ్ రాష్ట్రంలోని ధన్బాద్ జిల్లాలో జరిగిన అఖిలభారత పత్రిక పంపిణీదారుల సభకు ముఖ్యఅతిథిగా ధన్బాద్ జిల్లా ఎంపీ దుర్లు మహాతోజి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక పంపిణీదారుల సామర్థ్యం,అంకిత భావం చాలా అభినందనీయమని ప్రజలు గాఢ నిద్రలో ఉన్నప్పుడు ఉదయం నాలుగు గంటలకే నిద్రలేచి వారి ఇంటి ముందు పత్రికలు చేరవేస్తారని అన్నారు. సోషల్ మీడియా లేని సమయంలో ప్రతి మారుమూల గ్రామానికి వెళ్లి పత్రికలు చేరవేశారని నేడు సోషల్ మీడియా రావడంతో పత్రిక చేరవేసే పంపిణీదారుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని పేర్కొన్నారు. హాకర్ల సమస్యను పార్లమెంట్లో చర్చకు తీసుకువచ్చి ప్రభుత్వం నుంచి తగిన సహాయ సహకారాలు అందించే విధంగా ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా పత్రిక పంపిణీదారుల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు,తెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు,పలు రాష్ట్రాల అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు నిరంతర పోరు

## సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

## పల్లా నర్సింహా రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



దేవరకొండ ఆగష్టు 17 వార్త మిర్రర్ : ప్రజా సమస్యలపై నిత్యం కమ్యూనిస్టులు నిరంతర పోరు సల్పిస్తారని.ఆగస్టు 20నుండి 22 వరకు కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం లో జరగనున్న సిపిఐ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆదివారం నాడు పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ దేవరకొండ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులలో ఎల్ వన్, ఎల్ టు,ఎల్ త్రీ లీస్టులతో సంబంధం లేకుండా అధికారులు నిజమైన అర్హులను గుర్తించి ఇళ్లను కేటాయించాలని సొంత స్థలం లేని పేదవారికి ఇళ్ల స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ప్రభుత్వం అనేక షరతులు పెట్టినప్పటికీ నిజమైన అర్హులను గుర్తించడంలో అధికారులు విఫలమయ్యారని ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన అర్హులకే కేటాయించాలని అన్నారు స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీలేనని వారు స్పష్టం చేశారు.వందేళ్ల ప్రస్థానంతో ముందుకు సాగుతున్న సిపిఐని ప్రజలతో మరింత మమేకం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర మహాసభలు కొనసాగుతాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలం చెందారన్నారు.ఇప్పటికీ నియంతృత్వ పోకడలు, అవినీతి మితిమీరిందని అన్నారు.ధరలను నియంత్రించడంలో కేంద్రం ఘోరంగా విఫలమైందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారే కానీ కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. గవర్నర్ ల వ్యవస్థ తో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. స్వతంత్ర వ్యవస్థలను కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుని రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికార పార్టీతో ఉన్న స్నేహ ధర్మాన్ని పాటిస్తునే ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తున్నామని చెప్పారు. ఇకముందు మరింత పెద్దఎత్తున ప్రజా పోరాటాలకు సన్నద్ధం కానున్నామని, ఇందుకు మహాసభల వేదికగా కార్యచరణను రూపొందించుకోనున్నామని తెలిపారు. అదే విధంగా స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిసి బిల్లుకు బిజెపి పెద్ద అడ్డంకి అని విమర్శించారు. ఒక వైపు బిసి బిల్లుకు అడ్డుపడుతున్న బిజెపి మరోవైపు రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంపిన బిసి బిల్లులను గత 4 నెలలుగా తొక్కి పెట్టడం సరికాదని, ఆర్డినెన్స్ ఆమోదం విషయంలో సైతం ఇదే విధంగా చేయడం సమాజసం కాదన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, నియోజకవర్గ సభ్యులు దేప సుదర్శన్ రెడ్డి, ఎండి మైనొద్దీన్,బొమ్మ అచ్చయ్య, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, నూనె వెంకటేశ్వర్లు,జూలూరి వెంకట్రాములు తదితరులు ఉన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కలశ ఆవాహన హెూమాలు



దేవరకొండ ఆగష్టు 17 వార్త మిర్రర్ : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం మాడవీధుల చుట్టూ రథయాత్ర సేవలో పాల్గొన్నందుకు స్వర్ణ రథ కమిటీ ఆధ్వర్యంలో స్వర్ణ రథం ఏర్పాటు చేశారు.స్వర్ణ రథము అద్భుత శిల్ప కళ నైపుణ్యముతో తెలంగాణ రాష్ట్రంలోనే ప్ర ప్రథముగా వాసవి మాతకు బంగారు పూతతో చేయబడిన స్వర్ణ రథం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈరోజు ముఖ్యఅతిథిగా శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం నాడు ఉదయం పుణ్యాహావాచనం పంచాంగం ప్రాశనం రక్షాబంధనం యాగశాల ప్రదేశం గోమాత పూజ దీపారాధన తదుపరి మహా గణపతి హెూమం బాల త్రిపుర సుందరి హెూమం శ్రీ వాసవి మాత హెూమం మరియు ఆవాహిత దేవత ప్రధాన కలశ ఆవాహన హెూమాలు జరిగాయి. ఈ యాగాలలో 50 హెూమగుండాలలో 250 మంది దంపతులు హెూమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణరత కమిటీ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య కార్యదర్శి వనపర్తి మురళి కోశాధికారి వాసా వెంకటేశ్వర్లు కార్య నిర్వాహక కార్యదర్శి రాచమల్ల వెంకటేశ్వర్లు పట్టణ ఆర్యవ సంఘం అధ్యక్షులు చీదళ్ల వెంక టేశ్వర్లు ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ దొడ్డి వెంకటేశ్వర్లు కర్నాటి జనార్ధన్ గుండా రాజారావు సముద్రాల సహదేవ్ నీల సంజీవ్ కుమార్ , ఉ ప్పల శ్రీనివాసులు కర్నాటి పురుషోత్తం సోమ నరేందర్ గోవింద సుమన్ ఆలంపల్లి ప్రవీణ్ వాసవి మహిళా సభ్యులు పందిరి జ్యోతి చీదళ్ల శ్రీదేవి నీలా స్వప్న రాచమల్ల గీత సముద్రాల రేణుక సింహం కుంచకూరి శిరీష మంచి కంటి పద్మ కుంచకూరి రవళి తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలు ప్రజలలో ఐక్యతను భక్తి భావాలను పెంపొందిస్తాయి

## చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 17 : బోనాల ఉత్సవాలు ప్రజలలో ఐక్యతను భక్తి భావాలను పెంపొందిస్తాయని చౌటుప్పల్ మాజీ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బోనాల మహెూత్సవం సందర్భంగా. తంగడపల్లి రోడ్డులో గల శ్రీ ఊర ముత్యాలమ్మ తల్లికి బత్తుల విప్లవ్ గౌడ్ - వాణి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ బోనాల ఉత్సవాన్ని ప్రతి సంవత్సరం దేవస్థాన కమిటీ అంగరంగ వైభవంగా కొనసాగించడం అభినందనీయమని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ వేడుకలకు తాను హాజరవుతున్నట్లు తెలిపారు,ముత్యాలమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై కురవాలని,తనవంతుగా దేవస్థానం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని హామీ ఇచ్చారు.భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చి బోనాల ఉత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తున్న దేవస్థానం అధ్యక్షులు సంద గళ్ళ సతీష్ గౌడ్, దేవస్థాన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తోర్పునూరి రవి గౌడ్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారితో పాటు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ బత్తుల విప్లవ్ గౌడ్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు..

# ఘనంగా చౌటుప్పల్‌లో బోనాల పండుగ

## అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 17 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మార్కండేయ నగర్ లోని ఈశాన్య ముత్యాలమ్మ అమ్మవారికి, తంగడపల్లి రోడ్డులో గల ఊర ముత్యాలమ్మ అమ్మవారికి ఆదివారం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు. పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతను వేడుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు మహిళలు పెద్ద సంఖ్యలో బోనాల ను తలపై పెట్టుకుని ఊరేగింపుగా ముత్యాలమ్మ తల్లి ఆలయాలకు బారులు తీరడంతో, ఆయా దేవస్థానాల కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారు భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ బోనాల మహెూత్సవంలో పట్టణ పెద్దలతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్ట్ 17 : ఆదివారం (భానువాసరే ) శ్రావణ మాసం, శుక్ల పక్షం, నవమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం – సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, గౌరవ అధ్యక్షులు: విద్యాసాగర్ –లత, ధర్మకర్తలు భారతాల రాజసాగర్, రాజేష్, ప్రవీణ్, చంద్ర శేఖర్, రజని, గంగాధర్, అశ్విని, యాంసాని సత్యనారయణ, రాజేందర్, శ్రీధర్, కోటగిరి శ్రీనివాస్, అర్చకులు చిలుకముక్కు నాగరాజు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## పుస్తక పఠనంతో చరిత్ర, సంస్కృతిపై అవగాహన

### ప్రణయ సౌరభం చారిత్రక వైభవం

### గ్రంథ ఆవిష్కరణలో విశ్రాంత ఐఎఎస్ అధికారి ముక్తేశ్వర్రావు

మిర్యాలగూడ, ఆగస్టు 17:– (వార్త మిర్రర్) : పుస్తక పఠనంతో చారిత్రక సాంస్కృతిక విషయాలను తెలియజేస్తాయని, మేధాశక్తి పెరుగుతుందని విశ్రాంత ఐఎఎస్ అధికారి నందివెలుగు ముక్తేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ శ్రీవేంకటేశ్వరాలయా సమావేశ హాలులో ప్రణయ సౌరభం చారిత్రక వైభవం గ్రంథ ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదవడం ద్వారా అనేక విషయాలను తెలుసుకొని జీవితానికి ఒక దశాదిశను రూపొందించుకోవచ్చని ముక్తేశ్వరరావు అన్నారు. గ్రంథ రచయిత ముడుంబై పురుషోత్తమాచార్యులు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో పుస్తకము, ఒక గ్రంథము రాయడం అనేది సామాన్య విషయం కాదని పుస్తకాల పట్ల ఎంతో నిబద్ధత రాయాలని కోరిక బలంగా ఉంటే తప్ప అందరికీ సాధ్యం కాదని అన్నారు. నేటి యువతలో ప్రతి విషయానికి సోషల్ మీడియా గూగుల్ పై ఆధారపడుతున్నారని రానురాను సమాజంలో పుస్తక పఠన తగ్గిపోతుందని, ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలను అందించి విద్యార్థులకు గత వైభవాన్ని తెలుపవలసిన అవసరం ఉందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షులు తడక మళ్ల రామచంద్రరావు మాట్లాడుతూ నాటక రంగం అంతరించిపోతున్న నేటి కాలంలో పురుషోత్తమాచార్యులు ప్రణయ సౌరభం చారిత్రక వైభవం రచించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రంథ విశ్లేషకులు సంఘనభట్ల నరసయ్య, రంగస్థలం సీనియర్ నటులు సోమ అంజిరెడ్డి, గంజి సత్యనారాయణ, సూలూరి శివ సుబ్రహ్మణ్యం, కాటేపల్లి లక్ష్మీనరసింహమూర్తి, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, సంస్థ కోశాధికారి పి.లక్ష్మీనారాయణశర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పయ్యావుల శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.



## వెల్దండ మండలంలో ఘనంగా బీరప్ప బోనాలు

కల్వకుర్తి ఆగస్టు 17 వార్త మిర్రర్ ప్రతినిధి:–వెల్దండ మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి, పాల్గొన్నారు. అనంతరం వారిని కురుమ సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందం లక్ష్మి కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచి జంగిల్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ లలిత తంబాల్ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి, కురుమ సంఘం నాయకులు కృష్ణ, బడ్క రామకృష్ణ, వెంకటయ్య, నమ్మ మల్లయ్య, నమ్మ వెంకటయ్య, నెట్ట జంగయ్య, నెట్ట మల్లయ్య, పేట శ్రీశైలం, బీరప్ప, కుమార్, టిఆర్ఎస్ నాయకులు ఆనంద్ రాజు, గోరటి రాజు, శేఖర్, ఎంఎస్ గౌడ్, వెంకటయ్య, శ్రీను, సైదులు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ కార్యాలయ కార్యదర్శిగా ఎడ్ల అమరేష్ ముదిరాజ్ ఎన్నిక

### జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడానికి కృషి చేస్తా: ఎడ్ల అమరేష్ ముదిరాజ్



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యాలయ కార్యదర్శిగా ఎడ్ల అమరేష్ ముదిరాజ్ ఎన్నిక.! ఈ సందర్భంగా ఎడ్ల అమరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యాలయ కార్యదర్శిగా నా ఎన్నికకు కృషిచేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, మనసురాబాద్ బిజెపి అధ్యక్షులు హరీష్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నా బిజెపి కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు, రంగారెడ్డి జిల్లాలో బిజెపి బలోపేతంకై జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యాలయ కార్యదర్శి ఎడ్ల అమరేష్ ముదిరాజ్

# విద్యతోపాటు ఇన్నోవేటివ్ స్కిల్స్ అవసరం : కేఎల్ఆర్

## మీర్పేట్ నందిహిల్స్‌లో కంగారో కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవం





వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 17 ... విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవసరాలకు తగ్గట్టు స్కిల్స్ ఉండటం లేదని... దాన్ని పెంపొందించుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చని మాజీ లెక్చరర్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పొరేషన్ నందిహిల్స్ లో కంగారో కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... భవిష్యత్ తరాలకు ఇన్నోవేటివ్ ఆలోచనలు, స్కిల్స్ ఉండేలా తీర్చిదిద్దాలని స్కూల్ యాజమాన్యం, టీచర్లను కోరారు.ప్రభుత్వ, ప్రయివేటు బడులు పోటీ పడ్డప్పుడే నాణ్యమైన విద్య పేదలకు అందుతుందని ఉపాధి - ఉద్యోగ అవకాశాలు సృష్టించే స్థాయికి నేటి యువతరం ఎదగాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా సహా వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కూతురా కోడలా ఎవరు ప్రధానం..? తిరుమల శంకర్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 17 : కొడుకు పెట్టె పిండాలకన్నా.. కోడలు పెట్టే దీపానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది..అది.. కోడలి గొప్పతనం.. కూతురా కోడలా ఎవరు ప్రధానం..? అనే ప్రశ్నకు 'కోడలే' అని సమాధానం చెపుతుంది భారతీయ ధర్మం. ఎందుకో తెలుసా! చీర మార్చుకున్నంత సులవుగా ఇంటి పేరును మార్చుకోగలిగే అసాధారణ 'త్యాగశీలి' కోడలు..!కన్నవారు ఎంతటి ఉన్నతులైనా తన అభ్యున్నతిని అత్తవారింట్లో వెతుక్కునే 'గుణశీలి' కోడలు..!! తండ్రికి పంచభక్ష్యాలు పెట్టగలిగే స్తోమత ఉన్నా భర్త పెట్టే పచ్చడిమెతుకుల్లోనే కమ్మటి రుచిని వెతుక్కోగల 'భాగ్యశీలి' కోడలు..!తాను మెట్టినింటి పట్టపురాణి. అయినా సరే ఒక దాసిలా అందరికీ సేవచేసి అలసిపోయి మంచానికి ఒరిగి కష్టాన్ని మరచి మరునాడు ఉదయమే గృహ సేవకు సిద్ధమయ్యే 'శ్రమజీవి' కోడలు..!!కుడికాలు పెట్టి కోడలు తన ఇంటిలోకి రాగానే, అమ్మ కోసం బెంగపెట్టుకున్న పసివాడిలా ఎగిరి గంతులేస్తాడు ఆ కోడలి మామ గారు. ఎందుకో తెలుసా రేపట్నుంచి అందరికీ అన్నం పెట్టే అమ్మే కదా! కోడలు..! కొడుకు పెళ్ళికోసం వేసిన పందిరి ఆకులపై కూర్చున్న పితృదేవతల కోసం నాంది శ్రాద్ధం పెట్టి, మన వంశాన్ని ఉద్ధరించగలిగే సమర్థురాలైన గొప్పకోడలిని ఎంచుకున్నాను అని గర్వంతో చెపుతాడు మామయ్య. ఎందుకంటే కోడలే అత్తింటికి అసలు కాంతి..!! ఏ ఇంట కొడలిని తక్కువ చేసి కూతురిని గొప్పగా కీర్తిస్తారో ఆ ఇంటి గృహలక్ష్మి చిన్న బుచ్చుకుని వెళ్ళి పోతుంది, ఎందుకో తెలుసా?అందుకే కోడలే గృహలక్ష్మి..!తిరుమల శంకర్



## అమరవీరుల స్థూపం పక్కన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ శంకుస్థాపన ప్రభుత్వ నిర్ణయానికి హర్షనియం

### తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పల్లె లక్ష్మణరావు గౌడ్ - ధనుంజయ గౌడ్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రవీంద్ర భారతిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని, హైదరాబాద్ నగరంలోని అమరవీరుల స్థూపం పక్కన తెలంగాణ బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటుకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించడం హర్షనీయం అన్నారు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్,ఈ కార్యక్రమానికి బహుజనులంతా, గౌడ సామాజిక వర్గం, గౌడ యువజన సంఘాలు పెద్ద ఎత్తున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ భూమి పూజలో పాల్గొనాలని తెలిపారు, తెలంగాణ గౌడ సంఘం అనేక పోరాటాలు, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వానికి ఎన్నో వినతులు సమర్పించి నేడు మన డిమాండ్లను ప్రభుత్వం గుర్తించి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ భూమి పూజకు ప్రభుత్వం దిగిరావడం అర్షణీయమని అన్నారు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లు పల్లె లక్ష్మణరావు గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

# యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

## ::: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్: రాష్ట్రానికి కేటాయించిన విధంగా యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. యూరియా కేటాయింపులు, సరఫరా అంశంపై కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న తప్పులను కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఆగస్టు నెలాఖరులో నాలుగు నౌకల ద్వారా వచ్చే యూరియాలో ప్రతి నౌక నుంచి అదనంగా 20 వేలు టన్నుల యూరియాను కేటాయించాలని కేంద్రానికి మంత్రి తు మ్మల విజ్ఞప్తి చేశారు. ఆదివారం సచివాలయంలో రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి రాష్ట్రం లో యూరియా పరిస్థితిని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి సీజన్‌కు ముందే ఎరువులను కేటాయింపులు చేస్తుందని, అందులోభాగంగా తెలంగాణకు కూడా యూరియాతో కలిపి ఐదు రకాల ఎరువులను కేంద్రం కేటాయించిందని తెలిపారు. అందులో యూరియా 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, డిఎపి, కాంప్లెక్స్, ఎంవోపి, ఎస్ఎస్‌పి కలిపి మొత్తం 13.95 మెట్రిక్ టన్నుల మేరకు ఉన్నట్లు వివరించారు. ప్రస్తుత సీజన్ ప్రారంభానికి ముందు రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయింపులు జరిగినట్లు తెలిపారు.మంత్రి తుమ్మల మాట్లాడుతూ కేంద్రం కేటాయించిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటి వరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే సరఫరా చేసిందని, దీంతో 2.69 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఏర్పండిందని తెలిపారు. ఎప్రిల్ నుంచి ఆగస్టు వరకు కేటాయించిన 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో స్వదేశీ యూరియా 4.34 లక్షల మెట్రిక్ టన్నులు, దిగుమతి యూరియా 3.96 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ఇందులో స్వదేశీ యూరియాలో 3.27 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, దిగుమతి యూరియాలో 2.05 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా సరఫరా అయ్యినట్లు మంత్రి తుమ్మల గణాంకాలను అధికారులకు వివరించారు.

### పార్లమెంటులో నిలదీయండి

రాష్ట్రంలో యూరియా కొరత విషయాన్ని పార్లమెంటు ఉభయ సభల్లో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ ఎంపీలను కోరారు. రాష్ట్రంలో యూరియా కొరత సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఆయన రాష్ట్ర ఎంపీలను కోరారు. ఈ ఏడాది వానాకాలం సీజన్ లో రైతులు యూరియా కొరతను ఎదుర్కొంటున్న పరిస్థితులను గుర్తించి పార్లమెంటులో ఆందోళన చేయాలని సూచించారు. కేటాయింపుల ప్రకారం పూర్తిస్థాయిలో యూరియా రాష్ట్రానికి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### రామగుండం ఫెర్టిలైజెర్స్ లోటు

స్వదేశీ యూరియాలో ప్రధానంగా రాష్ట్రానికి రామగుండం ఫెర్టిలైజర్స్ కంపెనీ(ఆర్ఎఫ్‌సిఎల్) నుంచి సరఫరా కావాల్సి ఉండగా, ఎప్రిల్ నుంచి ఆగస్టు వరకు 145 పనిదినాలకు గాను, 78 రోజుల పాటు రామగుండం ఫెర్టిలైజర్స్ లో ఉత్పత్తి జరగకపోవడం వల్ల రాష్ట్రానికి సరఫరా కావాల్సిన యూరియాలో పెద్ద లోటు ఏర్పడిందన్నారు. అంతేకాకుండా దిగుమతి ద్వారా సరఫరా కావాల్సిన యూరియాలో కొన్ని నెలలలో కొన్ని కంపెనీలు రాష్ట్రానికి సరఫరాలే చేయలేదని మంత్రి తెలిపారు.

### రాజకీయం చేస్తున్నారు

రాష్ట్రానికి రావాల్సిన యూరియా గణాంకాలు గుర్తించకుండా రాష్ట్ర బిజెపి నాయకులు రాజకీయం చేస్తున్నారని మంత్రి తుమ్మల మండిపడ్డారు. అవే లెక్కలతో రాష్ట్రం నుంచి తాను, వ్యవసాయ శాఖ అధికారులు కేంద్ర మంత్రి జెపి నడ్డా, కేంద్ర వ్యవసాయశాఖ అధికారులకు ఎన్నిసార్లు లేఖల ద్వారా సమస్యను వివరించినా పట్టించుకోకపోవడం గర్హనీయమన్నారు. యూరియా కొరత సమస్య బిజెపి పాలిత ప్రాంతాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాలతో పాటు, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, బిహార్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో కూడా ఉందన్నారు.

### యూరియా అమ్మకాలు అధికం

ఈసారి సీజన్ ముందుస్తుగా ప్రారంభంకావడం, మొక్కజొన్న లాంటి పంటలు అధికంగా సాగు చేయడం వల్ల గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత సంవత్సరం యూరియా అమ్మకాలు అధికంగా జరిగినట్లు గుర్తించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ముఖ్యంగా నల్లగొండ, గద్వాల, కరీంనగర్, నిజామాబాద్, పెద్దపల్లి లాంటి జిల్లాలలో గత సంవత్సరంతో పోలిస్తే అధికంగా అమ్మకాలు జరిగాయన్నారు.

### పక్కదారి పట్టకుండా టాస్క్ ఫోర్స్ నిఘా

రాష్ట్రంలో యూరియాను వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు మళ్లించకుండా టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఎవరైనా యూరియాను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీచేశారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా వ్యవసాయశాఖ అధికారులు, సంబంధిత అధికారులతో వ్యవసాయశాఖ కార్యదర్శి సోమవారం సమీక్ష నిర్వహించాలని మంత్రి సూచించారు. సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి గారు, హాకా ఎండి చంద్రశేఖర్, మార్క్ ఫెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డి , ఆగ్రోస్ ఎండి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో స్పేస్ హీరో శుభాంశు శుక్లాకు ఘన స్వాగతం



ఢిల్లీ: భారత వ్యోమగామి శుభాంశు శుక్లా స్వదేశానికి చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో స్పేస్ హీరో శుభాంశు శుక్లాకు ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఘన స్వాగతం పలికారు. ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీతో శుక్లా భేటీ కానున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఐఎస్ఎస్)కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా జులై 15న తిరిగి భూమిపైకి చేరుకున్న విషయం తెలిసిందే. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో జులై 15న మధ్యాహ్నం 3.01 గంటలకు ల్యాండ్ అయ్యారు. అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రేపట్నుంచి శిక్షణ: పొంగులేటి



హైదరాబాద్: లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రేపటి నుంచి రెండో విడత శిక్షణ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లకు 23 జిల్లా కేంద్రాల్లో రేపట్నుంచి శిక్షణ ఇస్తామని ప్రకటించారు. ఆదివారం మంత్రి మీడియాతో మాట్లాడారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షలు జరిపారు. అభ్యర్థులు ఆయా జిల్లాల్లో సోమవారం ఉదయం పది గంటల లోపు రిపోర్ట్ చేయాలని సూచించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు అక్టోబర్ 2 నాటికి అందుబాటులోకి వస్తారని పొంగులేటి వివరించారు.



## ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి: ఆలయ నిర్మాణ కమిటీ

మిర్యాలగూడ , ఆగస్టు 17:- (వార్తమిర్రర్) : శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి శ్రావణమాసం ఆఖరి ఆదివారం బోనాలు భక్తుల అఖండ విశ్వాసం మధ్య బ్రహ్మాండంగా, అద్భుతంగా నిర్వహించారు. అమ్మవారి అలౌకిక కరుణతో వేడుకలు విజయవంతంగా సాగాయి. మహోత్సవానికి తమ వంతు సహకారం అందించి దాతృత్వం వైపు మళ్లిన దాతలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి కృపకే పాత్రులైన వారు అనగానే, దాతృత్వం చూపిన భక్తులందరూ గుర్తుండిపోతారన్నారు. గుడి నిర్మాణానికి ఇంకా సుమారు 30 లక్షలు అవసరం ఉంది మిగిలిన పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. భక్తులందరూ అమ్మవారి దివ్య కృపకు పాత్రులై, శ్రేయోభిలాషులు కావాలని అమ్మవారిని ప్రార్థిస్తూ దాతలు ముందుకు రావాలి, ఆలయం నిర్మాణం వేగవంతం కావాలన్నదే కోరిక. ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్ బంటు సైదులు బిజెపి, మెరుగు రోశయ్య బంటు శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాసు, శ్రీనివాసు, కోల శ్రీనివాసు, నక్క శేఖర్, అవతారం మురళి, కోల రాంబాబు, కొంక వెంకన్న, బంటు రమేష్, కోల రామస్వామి, అవతారపు ఈ దయ, దుండిగాల విజయ, ఆధారప పద్మ, కొంక శ్రీనివాసు, కోల వెంకన్న, బంటు కృష్ణ, పతాని సైదులు, పర్సనబోయిన లక్ష్మణ్, లింగంపల్లి శరత్ పాల్గొన్నారు.



## సంస్థాన్ లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో వైభవంగా ముత్యాలమ్మ బోనాలు ఆకట్టుకున్న వల ప్రదర్శన- ఎత్తిన ఇంటికొక బోనం!

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ముత్యాలమ్మ బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఇంటికో బోనం ఎత్తుకొని భారీ ఊరేగింపు నిర్వహించారు, డప్పుల చప్పులతో శివసత్తుల పూనకాలతో పోతరాజుల విన్యాసాలతో యువకుల ఆటపాటలతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలతో ఆధ్యాత్మిక శోభతో గ్రామ పురవీధుల గుండ గంగ పుత్రులు బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, భాగ్యనగరం నుంచి బోనాల సందర్భంగా స్వగ్రామానికి చేరుకొని బోనాలు మహోత్సవానికి హాజరై ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించి, కోరికలు కోరుకొని ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. గంగపుత్ర సంఘం నాయకులు, పెద్దలు గంగపుత్ర యువజన సంఘం నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని బోనాల మహోత్సవాన్ని విజయవంతం చేశారు



## వివాహ రిషెప్షన్ వేడుకకు హాజరైన పలువురు నేతలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 17... సికింద్రాబాద్ నియోజక వర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ముత్యాల గీతాదయా కర్ రావు కుమారుడు కన్నాధ, వరలక్ష్మీ పావనీల రిషెప్షన్ వేడుక కారా?నా లోని కె జె ఆర్ వైస్రాయి గార్డెన్స్లో ఘనంగా జరిగింది. ఈ వేడుకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణమాదిగ, తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్. దళిత సంఘర్షణ సమితి అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తదితరులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో ముత్యాల దయాకర్ రావు, మల్లిగారి కుటుంభాల బంధుమిత్రులు, స్నేహితులు పాల్గొన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, మంద కృష్ణ మాదిగ, ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఎమ్మెల్యే బి.లక్ష్మా రెడ్డి, ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం,ప్రొఫెసర్ కృష్ణ చైతన్య పులి రవి కుమార్, సీనియర్ ప్రొఫెసర్ నీట్ వరంగల్ , జ్యోతి రెడ్డి, అమీన్‌పూర్ కమీషనర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.





## బోనాల పండగ ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 17 ... మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలోని లేమూర్ గ్రామంలో బోనాల పండగ ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి వారు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి చల్లని దీవెనలు మహేశ్వరం నియోజకవర్గంతో పాటు రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.